బోనం.. ఘనం



సచివాలయంలో బోనాల ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. మహిళా ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కళాకారులు, చిన్నారుల నృత్యాలు, విన్యాసాలు అలరించాయి. సీఎస్ శాంతికుమారి నల్ల పోచమ్మకు బోనం సమర్పించారు.



కొంచెం ఇష్టం కష్టం

రాష్ట్ర బడ్జెట్ పై నగరవాసుల స్పందన



అమీర్‌పేట జోన్ బృందం, జూలై 25 (ఆంధ్రజ్యోతి): రేవంత్‌రెడ్డి సర్కార్ గురువారం అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. రూ.2,91,159 కోట్ల బడ్జెట్‌ను వివిధ విభాగాలకు కేటాయించింది. అయితే బడ్జెట్‌లో సంక్షేమ పథకాల గురించి ప్రస్తావించలేదని విపక్షాలు ఆరోపిస్తుండగా జనరంజకంగా ఉందని అధికార పక్షం వాదిస్తోంది. కొంచెం కష్టం.. కొంచెం ఇష్టం అని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో బడ్జెట్ గురించి నగరవాసులు 'ఆంధ్రజ్యోతి'తో పంచుకున్న అభిప్రాయాలు ఇలా ఉన్నాయి.

గోల్‌మాల్ బడ్జెట్



రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ అంతా గోల్‌మాల్‌గా ఉంది. రాష్ట్ర ఆదాయానికి, కేటాయింపులకు, ఖర్చులకు పొంతనలేదు. 2,91,159 కోట్ల బడ్జెట్‌లో కేంద్రం నుంచి వచ్చేవే 70 వేల కోట్లకు పైగా ఉన్నాయి. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు అని ప్రకటించిన కాంగ్రెస్ బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేదు. వృద్ధాప్య, వింతతువులు, దివ్యాంగుల పెన్షన్ పెంపుదల, కేటాయింపుల గురించి విస్మరించారు. రీజనల్ రింగ్ రోడ్డు కోసం కేంద్రం నిధులు కేటాయిస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం తామే కేటాయించినట్టు చెప్పుకోవడం విడ్డూరంగా ఉంది. బడ్జెట్‌లో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కేటాయింపుల గురించి కూడా పట్టించుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన బడ్జెట్‌లో డొల్లతనమే ఎక్కువగా ఉంది. అప్పులు కట్టేందుకు అప్పులు చేసేందుకే రేవంత్ సర్కార్ అధిక ప్రాధాన్యం ఇచ్చింది.

- చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే

అంకెల గారడీగా రాష్ట్ర బడ్జెట్



రాష్ట్ర ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క గురువారం రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీగా ఉంది. ఆదాయం, వ్యయం, అప్పు ప్రస్తావనలు తెలుపకుండానే రసవత్తర బడ్జెట్‌గా భట్టి చెప్పుకొచ్చారు. పేదరిక నిర్మూలన, సంక్షేమ పథకాల ఊసేలేకుండా ప్రవేశపెట్టారు. రాష్ట్రంలో ఉన్న కోటి మంది మహిళలకు ఇస్తానన్న రూ.2,500 హామీ నెరవేరుస్తామని ఎక్కడ కూడా చెప్పలేదు. రాష్ట్ర రాజధాని అభివృద్ధికి కేవలం రూ.10 వేల కోట్లను కేటాయించడం దురదృష్టకరం. విద్య, వైద్య రంగాలు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతుండగా ఈ రంగాలకు నామ మాత్రం నిధులను కేటాయించి చేతులు దులుపుకున్నారు. తాను భట్టికి ఆర్థికశాస్త్రం పాఠాలను బోధించాను. ఈ బడ్జెట్‌లో పేదవర్గాలు లబ్ధిపొందే అవకాశాలు చాలా తక్కువ ఉన్నాయి.

- కాట్రగడ్డ ప్రసూన, మాజీ ఎమ్మెల్యే

బడ్జెట్లో వైద్య రంగానికి పెద్దపీట



తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో వైద్యరంగం కోసం రూ.11,468కోట్లను కేటాయించడం వల్ల ప్రజాఆరోగ్య సమస్యలపట్ల, పేదవారి పట్ల ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని చాటుకుంది. ఈ నిధులు వైద్యశాఖకు సక్రమంగా ఉపయోగపడేలా ప్రభుత్వపెద్దలు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రభుత్వ ఆస్పత్రులతోపాటు స్థానిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను కల్పించి, వైద్య అధికారులను నియమిస్తే పేదలకు మేలు జరుగుతుంది.

- డాక్టర్ మల్లు ప్రసాద్, రిటైర్డ్ చీఫ్ మెడికల్ ఆఫీసర్, జెక్ కాలనీ, సనత్‌నగర్

నగరంలో సౌకర్యాలపై దృష్టి



హైదరాబాద్ నగరంలో మౌలిక సదుపాయాల కోసం ప్రత్యేక నిధులు కేటాయించారు. దీని ద్వారా నగరంలో మరింత మెరుగైన జీవన ప్రమాణాలు అందుబాటులోకి వచ్చే వీలు కలుగుతుంది. అంతే కాకుండా మూసీ నది కోసం, మెట్రో విస్తరణ కోసం కూడా నిధులు కేటాయించటం మంచి నిర్ణయంగా చెప్పకోవచ్చు. మహానగరంగా విస్తరించిన నగరంలో ఎప్పటికప్పుడు సౌకర్యాలు, అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరంగా నిర్వహించాడానికి వీలుంటుంది.

- సి.రమ్య, ఎకౌంట్స్ ప్రొఫెసర్

నిరుద్యోగ భృతి ఊసేలేదు



కాంగ్రెస్ ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీపై మాట తప్పింది. ఈ బడ్జెట్‌లో కనీసం నిరుద్యోగ భృతిపై ముఖ్యమంత్రి మాటకూడా చెప్పలేదు. బడ్జెట్‌పై ఆశలు పెట్టుకున్న నిరుద్యోగులకు నిరాశ మిగిలింది. ప్రతి యేటా రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. కానీ బడ్జెట్‌లో కనీసం ఆ ప్రస్తావన కూడా రాలేదు. ఈ బడ్జెట్ నిరుద్యోగుల్లో మరింత నిరుత్సాహాన్ని నింపింది.

- వెంకటేష్, నిరుద్యోగి

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

- ప్రభుత్వాలు రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేయాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ బి.చంద్రకుమార్

పంజాగుట్ట, జూలై 25 (ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని వక్తలు ఆరోపించారు. ప్రభుత్వాలు రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేయాలని, ఫైనాన్స్ కమిషన్ సిఫార్సులను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రాలకు నిధులు కేటాయించాలన్నారు. సెక్యులర్ డెమోక్రటిక్ ఫోరం ఆధ్వర్యంలో గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై టీఎస్ జేఏసీ అధ్యక్షుడు కోల జనార్దన్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. జస్టిస్ బి.చంద్రకుమార్, తెలంగాణ జల సాధన సమితి అధ్యక్షుడు నైనాల గోవర్ధన్, తెలంగాణ లోక్ సత్తా పార్టీ అధ్యక్షుడు మన్నారం నాగరాజు, ఓట్ నీడ్ గ్యారెంటీ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు సొగరా బేగం, కాంగ్రెస్ నాయకుడు పవన్ మల్లాది, వివిధ సంఘాలు, పార్టీల నాయకులు చామకూర రాజు, ఇస్లాముద్దీన్, కేవీ గౌడ్, కె.సత్యనారాయణ, తదితరులు మాట్లాడారు. ప్రభుత్వాలు పక్షపాతం లేకుండా పాలన చేయాలని జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం అన్యాయమని అన్నారు. కేంద్ర మంత్రులు జి. కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో మాట్లాడి రాష్ట్రానికి నిధులు కేటాయించేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. వారితో ప్రకటన చేయించలేకపోతే పదవులకు రాజీనామా చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ఎనిమిదిసార్లు ప్రధానిని, 18 సార్లు మంత్రులను కలిసినా ఒక్క రూపాయి కూడా కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి కేటాయించకపోవడం దుర్మార్గమని మల్లాది పవన్ అన్నారు. రాష్ట్ర ప్రజలకు బీజేపీ ద్రోహం చేస్తుందని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటునందించకపోతే బీజేపీ ఎంపీల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రొఫెసర్ కోదండరాం వల్లనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని, ఆయన కేసీఆర్ చెప్పినట్టే ఉద్యమాలు చేశారనే విషయం ముఖ్యమంత్రికి తెలియకపోవడం సిగ్గుచేటని సొగరా బేగం అన్నారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు జితేంద్ర చారి, స్నేహారెడ్డి, సుభద్రా రెడ్డి, రమేష్, నర్సింహ, ఉపేందర్, ఇస్మాయిల్ షేక్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి నిలయానికి పర్యాటక సంస్థ ఉచిత బస్సు

హైదరాబాద్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రపతి శీతాకాల విడిది అయిన బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం సందర్శకుల కోసం రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రత్యేకంగా ఉచిత షటిల్ బస్సు సర్వీసులను అందుబాటులోకి తెచ్చింది. ఈ బస్సులను రాష్ట్రపతి ద్రౌపదిముర్ము గురువారం వర్చువల్‌గా ప్రారంభించారు. బేగంపేట యాత్రినివాస్ టూరిజం బుకింగ్ కౌంటర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. యాత్రినివాస్, ప్యారడైజ్ మెట్రోస్టేషన్ నుంచి ప్రతిరోజూ ఉ.9 గంటల నుంచి సా.4 గంటల వరకు ప్రతి గంటకో బస్సు బయలుదేరుతుందని పర్యాటక సంస్థ అధికారులు తెలిపారు. వారాంతపు సెలవు రోజుల్లో అదనంగా సా.5గంటలకు, 6గంటలకు అదనంగా రెండు బస్సులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

ఫోన్ ట్యాపింగ్ కేసు..

నేటితో ముగియనున్న నిందితుల రిమాండ్

హైదరాబాద్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటివరకు అరెస్టయిన నలుగురు నిందితులు.. మాజీ అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న, మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ(ఓఎస్డీ) రాధాకిషన్‌రావు జ్యుడీషియల్ రిమాండ్ నేటితో ముగియనుంది. చంచల్‌గూడ జైలులో విచారణ ఖైదీలుగా ఉన్న వీరిని శుక్రవారం నాంపల్లి కోర్టులో హాజరుపరచనున్నారు. అయితే, ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, శ్రవణ్ విదేశాల్లో ఉన్నారు. ఈ నేపథ్యంలో అధికారులు కోర్టుకు ఏ ఆధారాలను/వివరాలను సమర్పిస్తారనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

నేడు ఫైర్‌మన్ల పాసింగ్ అవుట్ పరేడ్

హైదరాబాద్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): నాలుగు నెలల ప్రత్యేక శిక్షణ పూర్తి చేసుకున్న 483 మంది ఫైర్‌మన్ల పాసింగ్ అవుట్ పరేడ్ శుక్రవారం వట్టినాగులపల్లిలోని తెలంగాణ విపత్తుల నిర్వహణ, అగ్నిమాపక సేవల శాఖ శిక్షణ కేంద్రంలో జరగనుంది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అనంతరం అగ్నిమాపక శాఖలో ఇటీవల ఎంపికైన 157 మంది డ్రైవర్ ఆపరేటర్లకు నియామక పత్రాలు అందజేస్తారు.

'పార్కుల రక్షణ, పచ్చదనం ప్రభుత్వ బాధ్యత'

హైదరాబాద్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): భవిష్యత్తు తరాల కోసం పార్కులను రక్షించడం.. పచ్చదనం పెంపొందించడం ప్రభుత్వం, స్థానిక సంస్థల బాధ్యత అని హైకోర్టు స్పష్టం చేసింది. పార్కులను రక్షించడంతోపాటు ప్రజల హక్కులను కాపాడేలా గ్రీన్ స్పేస్ ఏర్పాటు చేయాలని కోరుతూ కే ప్రతాప్‌రెడ్డి దాఖలు చేసిన పిల్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ పిటిషన్ దాఖలై ఎనిమిదేళ్లు అవుతున్నా అధికారులు ఎలాంటి వివరాలు సమర్పించలేదని గుర్తు చేసింది. ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నామో కౌంటర్ దాఖలు చేస్తామని ఏఏజీ తెలపడంతో విచారణ ఆగస్టు 1కి వాయిదా పడింది.

ప్రతి నాలుగు జంటల్లో ఒకరికి సంతానలేమి

హైదరాబాద్ సిటీ, జూలై 25 (ఆంధ్రజ్యోతి): దేశంలోని ప్రతి నాలుగు జంటల్లో ఒకరు సంతానలేమి సమస్య ఎదుర్కొంటున్నారని ఇన్‌ఫెర్టిలిటీ నిపుణులు వెల్లడించారు. ఈ సంఖ్య దాదాపు 1.5-2 కోట్ల మేర ఉండగా, తెలంగాణలో 15 శాతం జనాభా ఈ సమస్యతో బాధపడుతున్నట్లు వివరించారు. వరల్డ్ ఐవీఎఫ్ డే సందర్భంగా గురువారం కింగ్‌కోఠి కామినేని ఫెర్టిలిటీ ప్రాంగణంలో గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఇందులో వైద్యులు, సిబ్బందితోపాటు గతంలో ఐవీఎఫ్ విధానం ద్వారా పిల్లలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు, వారి పిల్లలు కూడా పాల్గొన్నారు. సంతానసాఫల్య చికిత్సకు వెళ్లడాన్ని ఇప్పటికీ సమాజంలో అదేదో తప్పుగా భావిస్తున్నారని పలువురు వైద్యులు అభిప్రాయపడ్డారు.

ఎక్కడ చూసినా చెత్తకుప్పలు, అపరిశుభ్రత

- పార్ట్‌టైం మంత్రి పర్యవేక్షణ ఏది? ● ఎక్స్‌లో కేటీఆర్



హైదరాబాద్ సిటీ, జూలై 25 (ఆంధ్రజ్యోతి): నగరం సీజనల్ వ్యాధులకు నిలయంగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. 'పారిశుధ్య నిర్వహణ గాడి తప్పింది. ఎక్కడ చూసినా చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయి. వెయ్యి స్వచ్ఛ ట్రాలీలు కనిపించడం లేదు. క్షేత్రస్థాయిలో మేయర్, జీహెచ్ఎంసీ అధికారుల ఆకస్మిక పర్యటనలు చేయడం లేదు. చెత్త తరలింపు కాగితాలకే పరిమితమైంది. పర్యవేక్షించాల్సిన పార్ట్‌టైం మునిసిపల్ మంత్రి ఎమ్మెల్యేల కొనుగోలు, ఢిల్లీ పర్యటనల్లో బిజీగా ఉన్నారు' అని పరోక్షంగా సీఎం రేవంత్‌నుద్దేశించి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం తన ఎక్స్ ఖాతాలో పలు విమర్శలు చేశారు.

రూ. 345.84 కోట్లు

మూడు కమిషనరేట్లకు బడ్జెట్ కేటాయింపులు

(5వ పేజీ తరువాయి)

ఈ బడ్జెట్‌లో కేటాయించారు.

- సాంకేతిక అవసరాలు, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌కు రూ. 18.45 కోట్లు
- సీసీఎస్ నిర్వహణకు రూ. 95 లక్షలు
- నేర పరిశోధన, క్రైమ్ డేటా విశ్లేషణకు రూ. 18.45కోట్లు
- స్పోర్ట్స్ మీట్‌కు అయ్యే ఖర్చు రూ.20 లక్షలు (గతంలో ఇది రూ.2.24 లక్షలు)
- పోలీస్ అమర వీరుల వారోత్సవాలకు రూ. 10 లక్షలు కేటాయించారు. (గతేడాది ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు)
- నూతన పోలీస్ స్టేషన్‌ల నిర్వహణకు రూ. 5 కోట్లు (గత ఏడాది రూ. 12.54 కోట్లు కేటాయించారు)

రాచకొండలో..

- కమిషనరేట్ నిర్వహణకు రూ. 9.40 కోట్లు
- కార్యాలయ నిర్వహణకు రూ. 7.46 కోట్లు
- ట్రాఫిక్ విభాగానికి రూ. 60 లక్షలు
- పండగల బందోబస్తుకు రూ. 75 లక్షలు
- సీసీఎస్, ఎస్‌వోటీ విభాగాలకు రూ. 5.50 లక్షలు
- మహిళా భద్రతకు రూ. 11.20 లక్షలు
- సీసీటీవీల నిర్వహణకు రూ. 25 లక్షలు
- స్పోర్ట్స్ మీట్‌కు రూ. 3.20 లక్షలు
- రాచకొండ కమిషనరేట్ భవన నిర్మాణానికి రూ. లక్ష

కొత్తగా ఏర్పాటైన పోలీస్ స్టేషన్‌ల నిర్వహణ, నిర్మాణం, మౌలిక సదుపాయాలకు బడ్జెట్ కేటాయించలేదు.

సైబరాబాద్‌లో..

- కమిషనరేట్ నిర్వహణకు రూ. 12.36 కోట్లు
- ట్రాఫిక్ విభాగానికి రూ. 2.65 కోట్లు
- పండగల బందోబస్తుకు రూ. 2.10 కోట్లు
- సీసీఎస్, ఎస్‌వోటీ విభాగాలకు రూ. 1.41 కోట్లు
- మహిళల భద్రతకు రూ. 33 లక్షలు
- స్పోర్ట్స్ మీట్‌కు రూ. 35 లక్షలు

లైంగిక వేధింపుల ఆఫీసర్ తొలగింపు

హైదరాబాద్ సిటీ, జూలై 25 (ఆంధ్రజ్యోతి): ప్రేమపేరుతో లైంగిక వేధింపులకు పాల్పడిన జీహెచ్ఎంసీ స్వచ్ఛ భారత్ మిషన్ విభాగంలోని ప్రోగ్రామ్ ఆఫీసర్‌ను విధులను నుంచి తొలగించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జీహెచ్ఎంసీ స్వచ్ఛ భారత్ మిషన్ విభాగంలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న సోమ భరత్ జీహెచ్ఎంసీలో ఓ మహిళా ఉద్యోగిని ప్రేమ పేరుతో వేధించాడు. విసుగు చెందిన బాధితురాలు రెండు వారాల క్రితం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ జరిపి భరత్‌ను అరెస్టు చేశారు. రిమాండ్‌కు తరలించారు. ఈ విషయం కమిషనర్ ఆమ్రపాలి దృష్టికి రావడంతో మూడు రోజుల క్రితం భరత్‌ను విధుల నుంచి తొలగిస్తూ ఆదేశాలిచ్చినట్లు తెలిసింది. సోమ భరత్ తీరు వల్ల ఆ విభాగంలో పనిచేసే దాదాపు 30మంది మహిళలు తమ ఉద్యోగాలు కోల్పోయినట్లు పలువురు చర్చించుకుంటున్నారు.

రేపటి నుంచి సత్యసాయి నిగమాగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ ప్రదర్శన



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు వినయ్ కుమార్, శ్రీనివాసరావు

బంజారాహిల్స్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 27 నుంచి శ్రీనగర్‌కాలనీ సత్యసాయి నిగమాగమంలో ఇండియన్‌సిల్క్ గ్యాలరీ పేరిట వస్త్రప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్టు నిర్వాహకులు వినయ్‌కుమార్ శ్రీనివాసరావు తెలిపారు. శ్రీనగర్‌కాలనీలో గురువారం ప్రదర్శనకు సంబంధించి పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. వివాహాది శుభకార్యాలకు, బోనాలు, వరలక్ష్మీవ్రతాలకు ప్రత్యేక వస్త్రాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అంతేకాకుండా దేశంలో ప్రముఖ రాష్ట్రాలకు చెందిన చెందేరి, కోల్‌కతా, ఉప్పాడ, జమ్దాని, కాంత, బెనారస్, గద్వాల్, గుజరాత్, టసర్, పోచంపల్లి, ఇక్కత్, కాశ్మీరితో పాటు పలు ఫ్యాన్సీ డిజైనరీ, వస్త్రామ్యాగ్లోల్డ్ ఆభరణాలు వినియోగదారులకు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ప్రదర్శన ఈ నెల 27న నుంచి ఆగష్టు 5వ తేదీ వరకూ అందుబాటులో ఉంటుందని చెప్పారు.

ఆకట్టుకుంటున్న హ్యాండ్లూమ్ ఇండియా ప్రదర్శన



ఉత్పత్తులను చూస్తున్న మహిళలు

బంజారాహిల్స్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): అన్ని ఉత్పత్తులను ఒకే గొడుగు కిందకు తీసుకువస్తూ బంజారాహిల్స్ కళింగ కల్చరల్ సెంటర్‌లో హ్యాండ్లూమ్ ఇండియా పేరిట వస్త్రప్రదర్శన మొదలైంది. ఇందులో వివాహాది శుభకార్యాలకు, పండుగలకు ఉపయోగపడే మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, కాంతావర్క్, హ్యాండ్ బ్లాక్, ప్రింటెడ్ శారీస్, లినెన్‌శారీస్, కలంకారి, బెంగాల్ కాటన్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ జాకెట్‌లు, లక్నోచికాన్, బనారస్‌శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జువెలరీ వంటివి మహిళలను విశేసంగా ఆకట్టుకుంటున్నాయి. దేశవ్యాప్తంగా 14 నగరాలకు చెందిన చేనేత కారులు తమ ఉత్పత్తులను 70కి పైగా స్టాళ్లలో పెట్టి వినియోగదారులకు అందుబాటులో ఉంచారు. ప్రదర్శన ప్రవేశం ఉచితం అని, ఈ నెల 28 వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

ఇంటి చుట్టూ నీరు నిలువ ఉండొద్దు

- కార్పొరేటర్ విజయారెడ్డి

పంజాగుట్ట,జూలై 25 (ఆంధ్రజ్యోతి): దోమల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇంటి చుట్టూ నీరు నిలువకుండా చూసుకోవాలని ఖైరతాబాద్ కార్పొరేటర్, టీపీసీసీ ప్రధానకార్యదర్శి పి.విజయారెడ్డి అన్నారు. గురువారం చింతలబస్తీలోని ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో దోమకాటు వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్‌కుమార్, జీహెచ్ఎంసీ సర్కిల్-17 డీఎంసీ జగన్, ఏఎంహెచ్‌ఓ ప్రావీణ్య, అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ భాస్కర్, ఈఎఫ్ఏ సుమన్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

'చెత్త డంపింగ్ కార్మికులకు రూ.26 వేలు ఇవ్వాలి'

పంజాగుట్ట, జూలై 25 (ఆంధ్రజ్యోతి): యూసుఫ్‌గూడలోని డంపింగ్ యార్డ్‌లో పనిచేసే కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జూబ్లీహిల్స్ జోన్‌కార్యదర్శి రాపర్తి అశోక్ డిమాండ్ చేశారు. గురువారం డంపింగ్ యార్డు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు కార్మికులు సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని ఆరోపించారు. చెత్త తీసుకెళ్లే వాహనాలన్నింటినీ మూడు నెలలకు ఒకసారి సర్వీసింగ్ చేపించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్‌నాయకులు మల్లికార్జున్, అస్లాం, రాజు, అశోక్, రమణ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

వాణిజ్యాభివృద్ధికి ఏరోసిటీ చక్కటి వేదిక



రీగస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జీఎంఆర్, రీగస్ ప్రతినిధులు

శంషాబాద్ రూరల్, జూలై 25(ఆంధ్రజ్యోతి): శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో వాణిజ్య అభివృద్ధికి జీఎంఆర్ ఏరోసిటీ చక్కటి వేదిక అని జీఎంఆర్ ల్యాండ్ డెవలప్‌మెంట్ సీఈవో అమన్‌కపూర్ అన్నారు. ఎయిర్‌పోర్టులో రీగస్ అధికారులతో కలిసి గురువారం వర్క్‌స్పేస్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచంలో వాణిజ్య రంగం అభివృద్ధి చెందడానికి అనువైన ప్రదేశాలు ఉండడం చాలా కీలకమని, అందులో జీఎంఆర్ ఏరోసిటీ ఒక్కటని చెప్పారు. దేశంలోని వివిధ వాణిజ్య రంగాలను అనుసంధానించేందుకు ఈ స్పేస్ ఎంతో ఉపయోగకరంగా మారుతుందన్నారు. ఐడబ్ల్యూజీ మేనేజర్ శ్రీహర్ష లాంబా తదితరులు పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్టులో మరిన్ని సౌకర్యాలు

విమాన ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని జీఎంఆర్ అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రద్దీ సమయాల్లో చాలామంది ప్రయాణికులు యాప్ ఆధారిత క్యాబ్‌ల(ఓలా, ఉబెర్)ను సంప్రదిస్తారని, రాత్రివేళల్లో కొన్నిసార్లు క్యాబ్‌లు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. క్యాబ్‌ల వల్ల ఏదైనా ఇబ్బంది కలిగితే హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించాలని సూచించారు.

పెట్టుబడికి అధిక లాభాలిస్తామని వంచన

- రూ.6 కోట్లు వసూలు చేసిన ఇద్దరి అరెస్ట్

హైదరాబాద్ సిటీ, జూలై 25 (ఆంధ్రజ్యోతి): పెట్టిన పెట్టుబడికి అధిక లాభాలు ఆశచూపి రూ.6 కోట్ల వసూలు చేసిన ఇద్దరు సైబర్ నేరగాళ్లను రాచకొండ సైబర్ క్రైం పోలీసులు అరెస్ట్ చేశారు. నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేటకు చెందిన మాధవరం వంశీ కృష్ణారావు (35), కరీంనగర్ జిల్లా రామగుండం చెందిన తాటిపల్లి రాకేష్ (28) తక్కువ సమయంలో ఎక్కువ సంపాదించాలని భావించారు. తాము సూచించినట్లు పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని విస్తృతంగా ప్రచారం చేసుకున్నారు. ఆసక్తి ఉన్నవారిని 'ఆర్ 7322 టీమ్ హార్వే' పేరుతో టెలిగ్రాం గ్రూపులో యాడ్ చేస్తున్నారు. ఆశావహులకు తొలుత కొంత లాభం వచ్చినట్లు చూపేవారు. డబ్బు తమ ఖాతాల్లో వేయించుకొని యాప్‌లో పెట్టుబడి పెట్టినట్లు చూపేవారు. ఇలా పలువురిని మోసంచేసి రూ.6.05 కోట్ల వరకు వసూలు చేశారు. లాభాలు వచ్చినట్లు యాప్‌లో చూపినా, డబ్బు విత్‌డ్రాచేసుకునే అవకాశం లేకపోవడం..మోసగాళ్లు స్పందించకపోవడంతో దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదుచేశాడు. సాంకేతిక ఆధారాలతో వంశీకృష్ణారావు, రాకేష్‌ను అరెస్ట్ చేసి వారి ఖాతాల్లో రూ.22.64 లక్షలను ఫ్రీజ్ చేయించారు.

దోమల వృద్ధిని అడ్డుకునేందుకు చర్యలు : మేయర్

బంజారాహిల్స్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): దోమల వృద్ధిని అడ్డుకునేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని జీహెచ్ఎంసీ నినాదం మేరకు గురువారం ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో దోమల నివారణపై అవగాహన కార్యక్రమా నిర్వహించారు. వైద్య సిబ్బంది దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రదర్శన ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ మాట్లాడుతూ వర్షాకాలంలో దోమల వృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. జీహెచ్ఎంసీ ఎంటమాలజీ, వైద్య వలంటీర్‌లు దోమలు వృద్ధి చెందకుండా ప్రజలకు అవగాహన కలిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వెల్దండ వెంకటేష్, మన్నె కవితారెడ్డి, ఫరాజుద్దీన్ పాల్గొన్నారు.

అనిల్‌కుమార్‌కు వీర తెలంగాణ అవార్డు

బంజారాహిల్స్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): బీమా వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం అభినందనీయమని ఎస్‌బీఐ లైఫ్ జోనల్ డైరెక్టర్ శ్రీవాత్సవ అన్నారు. గురువారం బంజారాహిల్స్‌లోని ఓ హోటల్‌లో ఉత్తమ సేవలతోపాటు మంచి ప్రతిభ కనబరిచిన ఎస్‌బీఐ అడ్వయిజర్లకు సన్మాన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ టాపర్‌గా నిలిచిన ఎస్‌బీఐ సీనియర్ అడ్వయిజర్ జవ్వాది అనిల్‌కుమార్‌ను శ్రీవాత్సవ వీర తెలంగాణ అవార్డుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ లైఫ్ తెలంగాణ రీజినల్ డైరెక్టర్ అభిషేక్ ముజేందర్, రీజినల్ మేనేజర్ వంశీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రీమియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ కాన్ఫరెన్స్

హైదరాబాద్ సిటీ., జూలై 25 (ఆంధ్రజ్యోతి): గుండె సమస్యలపై అవగాహన కోసం భారతదేశపు ప్రీమియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ కాన్ఫరెన్స్‌ను నేటి నుంచి మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు అపోలో ఆస్పత్రుల కార్డియాలజీ, క్లినికల్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్‌కుమార్ తెలిపారు. అపోలో ఆస్పత్రిలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశం కాన్ఫరెన్స్ వివరాలు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపోలో ఆస్పత్రి కార్డియోవాస్కులర్ రీసెర్చ్ ఫౌండేషన్, (సీఆర్ఎఫ్) యూఎస్ఏతో కలిసి ఫ్యాక్టర్స్ ఫౌండేషన్ హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించనున్నదని చెప్పారు.

సైలెంట్ డీహైడ్రేషన్‌తో జాగ్రత్తగా ఉండాలి

పంజాగుట్ట, జూలై25(ఆంధ్రజ్యోతి): సైలెంట్ డీహైడ్రేషన్‌తో జాగ్రత్తగా ఉండాలని గాంధీ మెడికల్ కాలేజీ మాజీ ప్రొఫెసర్ డాక్టర్ సి.సురేష్‌కుమార్, అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ఎల్ శ్రీధర్ అన్నారు. ఇండియన్ మెడికల్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన మీడియా వర్క్‌షాప్‌లో వారు మాట్లాడుతూ శరీరం క్రమంగా ఫ్లూయిడ్, ఎలక్ట్రోలైట్లను కోల్పోతుందని, దీంతో శరీరం డీహైడ్రేషన్‌కు గురవుతుందని చెప్పారు. ఎలక్ట్రోలైట్‌లను వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సూచించిన ఓఆర్ఎస్‌తో భర్తీ చేయవచ్చన్నారు.

కాస్మోటాలజీ సెంటర్లలో తనిఖీలు

హైదరాబాద్ సిటీ, జూలై 25 (ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధగా సేవలు అందిస్తున్న స్కిన్, లేజర్, కాస్మోటాలజీ సెంటర్లపై తెలంగాణ వైద్య మండలి గురువారం తనిఖీలు నిర్వహించింది. ఐదు బృందాలుగా ఏర్పడి జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మాదాపూర్, హైటెక్‌సిటీ, కూకట్‌పల్లి, మియాపూర్ ప్రాంతాల్లో మొత్తం 40 కేంద్రాల్లో తనిఖీలు చేశారు. ముగ్గురు నకిలీ వైద్యులను గుర్తించారు. ఈ తనిఖీల్లో టీజీఎంసీ చైర్మన్ డాక్టర్ మహేష్ కుమార్, వైస్‌చైర్మన్ డాక్టర్ జి.శ్రీనివాస్, వైద్యులు ఆనంద్, విష్ణు, ఇమ్రాన్‌అలీ, సన్నీడేవిస్, విజయ్, ఫణి, రాజీవ్, మౌనిక పాల్గొన్నారు.

ఆగస్టు 8, 9, 10 తేదీల్లో హలో మాల- చలో ఢిల్లీ

పంజాగుట్ట: తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఆగస్టు 8, 9, 10 తేదీలలో హలో మాల-చలో ఢిల్లీ పేరుతో జంతర్ మంతర్ వద్ద మహాధర్నా చేపట్టనున్నట్టు మాల ప్రజాసంఘాల జేఏసీ, మాలమహానాడు జాతీయఅధ్యక్షుడు జి.చెన్నయ్య తెలిపారు. గురువారం బంజారాహిల్స్ రోడ్ నెంబర్-1లోని మాల మహానాడు జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మన్నె శ్రీధర్‌రావు, మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్ గోపోజు రమేష్‌తో కలిసి ఆయన మాట్లాడారు. మాల మహానాడు ఉపాధ్యక్షుడు రాజేష్, ప్రధానకార్యదర్శి ఆనంద్‌రావు, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు మారుతుండగా బంగారు, వజ్రాభరణాలు మాయం

బంజారాహిల్స్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): ఇల్లు మారుతుండగా బంగారు, వజ్రాభరణాలు మాయం అయ్యాయి. బంజారాహిల్స్‌రోడ్డు నెంబర్ 12 ఎన్‌బీటీ నగర్‌కు చెందిన వి.దివ్య బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకు మేనేజర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ నెల 20న నివాసాన్ని గుండ్ల పోచంపల్లికి మార్చేందుకు సామాన్లను తరలించే బాధ్యతను ప్యాకర్స్ అండ్ మూవర్స్‌కు అప్పగించారు. సంస్థ నుంచి ఐదుగురు బాయ్స్ వచ్చారు. సామాన్ల తరలింపు ప్రక్రియను ఇంట్లో పనిచేసే వారు పర్యవేక్షించారు. ఇటీవల సామాన్లను పరిశీలించగా వాటిలో బంగారు చైన్, రెండు వజ్రపు ఆభరణాలు, డైమండ్ పెండెంట్, బ్రేస్‌లెట్, ఆర్టిఫిషియల్ జువెలరీ కనిపించకుండా పోయాయి. దీంతో ఆమె బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఇన్సూరెన్స్ రెన్యూవల్ పేరిట రూ.48 వేల మోసం

బంజారాహిల్స్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): ఇన్సూరెన్స్ పాలసీ రెన్యూవల్ చేయాలని లింక్ పంపించిన సైబర్‌నేరగాళ్లు రూ.48 వేలను కొట్టేశారు. శ్రీనగర్‌కాలనీకి చెందిన నక్కా వంశీకృష్ణ వైద్యుడు. ఈనెల 13న ఓ యువతి హెచ్‌డీఎఫ్‌సీ ఇర్గోలో వైద్యుడి తల్లి ఇన్సూరెన్స్ పాలసీని రెన్యూవల్ చేసుకోవాలని చెప్పింది. అన్ని డిస్కౌంట్‌లు పోను రూ.9,352 చెల్లించాలని లింక్ పంపించింది. వైద్యుడు క్రెడిట్ ద్వారా కట్టగా పేమెంట్ ఫెయిల్ అని వచ్చింది. మరోసారి ఇలాగే జరిగింది. మూడోసారి పేమెంట్ అయింది. కానీ అన్నిసార్లూ క్రెడిట్‌కార్డు నుంచి డబ్బు డ్రా అయింది. ఇలా మొత్తం రూ.48 వేలు డ్రాఅయ్యాయి. దీంతో వంశీకృష్ణ ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి అదృశ్యం

ఖైరతాబాద్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు అదృశ్యమయ్యారు. ఏఎస్ఐ శ్రీరాములు తెలిపిన వివరాల ప్రకారం.. గుడిమల్కాపూర్‌లోని తమ బంధువుల ఇంట్లో ఉంటూ ఖైరతాబాద్ షాదన్ కళాశాలలో ఇంజనీరింగ్ చదువుతున్న ఓ యువతి(19)ని పరీక్ష ఉండడంతో మంగళవారం ఉదయం కళాశాల వద్ద ఆమె బంధువులు దిగబెట్టారు. సాయంత్రం ఆమెను తీసుకువెళ్లేందుకు ఆమె బాబాయ్ రాగా ఆమె కనిపించలేదు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొద్ది రోజులుగా ఆమెను ఓ యువకుడు అనుసరిస్తున్నట్లు గుర్తించిన కుటుంబ సభ్యులు అతడిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మరో సంఘటనలో నాగర్‌కర్నూల్‌కు చెందిన జక్కుల శివమ్మ(28) భర్తతో దూరమై మూడు సంవత్సరాలుగా తన తమ్ముడు శివకుమార్ తోపాటు ఖైరతాబాద్ ప్రేంనగర్‌లో ఉంటుంది. ఈనెల 22న రాత్రి పొద్దుపోయేవరకు ఫోన్‌లో మట్లాడుతుండగా తమ్ముడు మందలిస్తే వెళ్లి నిద్రపోయింది. ఉదయం ఇద్దరూ ఊరికెళ్ళాల్సి ఉండగా శివకుమార్ సిద్ధమై అక్కను చూడగా కనిపించలేదు. దీంతో తమ్ముడు పోలీసులకు ఫిర్యాదుచేశాడు. ఏఎస్ఐ శ్రీరాములు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

డబ్బు పెట్టుబడితో తక్కువ ధరకే బంగారం అంటూ మోసం

పంజాగుట్ట, జూలై 25 (ఆంధ్రజ్యోతి): డబ్బులు పెట్టుబడి పెడితే తక్కువ ధరకే బంగారం ఇస్తామని అమాయకులను నమ్మించి మోసం చేస్తున్న ముఠా సభ్యులు ఇద్దరిని పంజాగుట్ట పోలీసులు అరెస్ట్‌చేశారు. కరీంనగర్ జిల్లా, చింతకుంటకు చెందిన ఆకుల వినయ్(25), అదే ప్రాంతం మల్లారెడ్డినగర్‌కు చెందిన ఎస్. విశాల్‌రాజ్(29), అఖిల్ స్నేహితులు. సులభంగా డబ్బులు సంపాదించాలని పథకం వేశారు. తమ వద్ద డబ్బులు పెట్టుబడి పెడితే 30-45 రోజుల తర్వాత బంగారం ఇస్తామని సూర్యాపేటకు చెందిన యర్రంశెట్టి ఉపేందర్‌కు ఫోన్‌చేసి చెప్పగా కొంత డబ్బు పెట్టుబడి పెట్టాడు. వారి మాటలు నమ్మిన అతడు మరింత డబ్బు పెట్టుబడి పెట్టాడు. రోజులు గడుస్తున్నా బంగారం ఇవ్వకపోగా డబ్బులు తిరిగి ఇవ్వలేదు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు ప్రారంభించి నిందితులను ఆకుల వినయ్, ఎస్. విశాల్‌రాజ్‌ను గురువారం అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. అఖిల్ కోసం గాలిస్తున్నారు.



సచివాలయంలో బోనాల ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. మహిళా ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కళాకారులు, చిన్నారుల నృత్యాలు, విన్యాసాలు అలరించాయి. సీఎస్ శాంతికుమారి నల్ల పోచమ్మకు బోనం సమర్పించారు.



మారేడుపల్లిలో బోనాలకు సర్వం సిద్ధం

మారేడుపల్లి, జూలై 25 (ఆంధ్రజ్యోతి): మారేడుపల్లిలో ప్రసిద్ధిగాంచిన మైసమ్మ అమ్మవారి బోనాల జాతరను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల 28, 29 తేదీల్లో (ఆదివారం, సోమవారం) బోనాల వేడుకలు జరుగుతాయి, ఆదివారం తెల్లవారుజాము నుంచే మారేడుపల్లి, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల నుంచి మైసమ్మ దేవాలయం వద్దకు వేలాదిగా మహిళలు, భక్తులు చేరుకొని అమ్మవారికి గాజులు, చీరలతో పాటు బోనం సమర్పించి తమ మొక్కులు తీర్చుకుంటారు. రెండో రోజు రాత్రి ఫలహారం బండిని డప్పు దరువుల మధ్య పోతరాజుల నృత్యాలతో మారేడుపల్లి ప్రధాన రోడ్లు, పుర వీధుల్లో శోభాయాత్రగా ఊరేగిస్తారు.

కనువిందు చేస్తున్న కలర్ విద్యుత్ కాంతులు





మారేడుపల్లి మైసమ్మ ఆలయం, అలంకరణలో అమ్మవారు, విద్యుత్ అలంకరణతో లైటింగ్ కమాన్లు

ఆలయ పరిసరాల్లో విద్యుత్ కాంతులు

నగరం నుంచే కాకుండా వివిధ జిల్లా నుంచి మారేడుపల్లి మైసమ్మ బోనాల జాతరలో విద్యుత్ కలర్ డిజిటల్ లైటింగ్‌ను చూడడానికి వేలాదిమంది భక్తులు ఇక్కడికి వస్తారు. మారేడుపల్లి ప్రధాన రహదారిలో భారీ ఎత్తున విద్యుత్ లైటింగ్ కలిగిన దేవతామూర్తుల కమాన్లను ఆలయ నిర్వాహకులు సి.కృష్ణయాదవ్, తిరుమల వంశి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

రాష్ట్రపతి నిలయానికి పర్యాటక సంస్థ ఉచిత బస్సు

హైదరాబాద్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రపతి శీతాకాల విడిది అయిన బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం సందర్శకుల కోసం రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రత్యేకంగా ఉచిత షటిల్ బస్సు సర్వీసులను అందుబాటులోకి తెచ్చింది. ఈ బస్సులను రాష్ట్రపతి ద్రౌపదిముర్ము గురువారం వర్చువల్‌గా ప్రారంభించారు. బేగంపేట యాత్రినివాస్ టూరిజం బుకింగ్ కౌంటర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. యాత్రినివాస్, ప్యారడైజ్ మెట్రోస్టేషన్ నుంచి ప్రతిరోజూ ఉ.9 గంటల నుంచి సా.4 గంటల వరకు ప్రతి గంటకో బస్సు బయలుదేరుతుందని పర్యాటక సంస్థ అధికారులు తెలిపారు. వారాంతపు సెలవు రోజుల్లో అదనంగా సా.5గంటలకు, 6గంటలకు అదనంగా రెండు బస్సులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

ఫోన్ ట్యాపింగ్ కేసు..

నేటితో ముగియనున్న నిందితుల రిమాండ్

హైదరాబాద్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటివరకు అరెస్టయిన నలుగురు నిందితులు.. మాజీ అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న, మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ(ఓఎస్డీ) రాధాకిషన్‌రావు జ్యుడీషియల్ రిమాండ్ నేటితో ముగియనుంది. చంచల్‌గూడ జైలులో విచారణ ఖైదీలుగా ఉన్న వీరిని శుక్రవారం నాంపల్లి కోర్టులో హాజరుపరచనున్నారు. అయితే, ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, శ్రవణ్ విదేశాల్లో ఉన్నారు. ఈ నేపథ్యంలో అధికారులు కోర్టుకు ఏ ఆధారాలను/వివరాలను సమర్పిస్తారనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

నేడు ఫైర్‌మన్ల పాసింగ్ అవుట్ పరేడ్

హైదరాబాద్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): నాలుగు నెలల ప్రత్యేక శిక్షణ పూర్తి చేసుకున్న 483 మంది ఫైర్‌మన్ల పాసింగ్ అవుట్ పరేడ్ శుక్రవారం వట్టినాగులపల్లిలోని తెలంగాణ విపత్తుల నిర్వహణ, అగ్నిమాపక సేవల శాఖ శిక్షణ కేంద్రంలో జరగనుంది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అనంతరం అగ్నిమాపక శాఖలో ఇటీవల ఎంపికైన 157 మంది డ్రైవర్ ఆపరేటర్లకు నియామక పత్రాలు అందజేస్తారు.

'పార్కుల రక్షణ, పచ్చదనం ప్రభుత్వ బాధ్యత'

హైదరాబాద్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): భవిష్యత్తు తరాల కోసం పార్కులను రక్షించడం.. పచ్చదనం పెంపొందించడం ప్రభుత్వం, స్థానిక సంస్థల బాధ్యత అని హైకోర్టు స్పష్టం చేసింది. పార్కులను రక్షించడంతోపాటు ప్రజల హక్కులను కాపాడేలా గ్రీన్ స్పేస్ ఏర్పాటు చేయాలని కోరుతూ కే ప్రతాప్‌రెడ్డి దాఖలు చేసిన పిల్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ పిటిషన్ దాఖలై ఎనిమిదేళ్లు అవుతున్నా అధికారులు ఎలాంటి వివరాలు సమర్పించలేదని గుర్తు చేసింది. ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నామో కౌంటర్ దాఖలు చేస్తామని ఏఏజీ తెలపడంతో విచారణ ఆగస్టు 1కి వాయిదా పడింది.

ప్రతి నాలుగు జంటల్లో ఒకరికి సంతానలేమి

హైదరాబాద్ సిటీ, జూలై 25 (ఆంధ్రజ్యోతి): దేశంలోని ప్రతి నాలుగు జంటల్లో ఒకరు సంతానలేమి సమస్య ఎదుర్కొంటున్నారని ఇన్‌ఫెర్టిలిటీ నిపుణులు వెల్లడించారు. ఈ సంఖ్య దాదాపు 1.5-2 కోట్ల మేర ఉండగా, తెలంగాణలో 15 శాతం జనాభా ఈ సమస్యతో బాధపడుతున్నట్లు వివరించారు. వరల్డ్ ఐవీఎఫ్ డే సందర్భంగా గురువారం కింగ్‌కోఠి కామినేని ఫెర్టిలిటీ ప్రాంగణంలో గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఇందులో వైద్యులు, సిబ్బందితోపాటు గతంలో ఐవీఎఫ్ విధానం ద్వారా పిల్లలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు, వారి పిల్లలు కూడా పాల్గొన్నారు. సంతానసాఫల్య చికిత్సకు వెళ్లడాన్ని ఇప్పటికీ సమాజంలో అదేదో తప్పుగా భావిస్తున్నారని పలువురు వైద్యులు అభిప్రాయపడ్డారు.

ఎక్కడ చూసినా చెత్తకుప్పలు, అపరిశుభ్రత

● పార్ట్‌టైం మంత్రి పర్యవేక్షణ ఏది ? ● ఎక్స్‌లో కేటీఆర్



హైదరాబాద్ సిటీ, జూలై 25 (ఆంధ్రజ్యోతి): నగరం సీజనల్ వ్యాధులకు నిలయంగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. 'పారిశుధ్య నిర్వహణ గాడి తప్పింది. ఎక్కడ చూసినా చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయి. వెయ్యి స్వచ్ఛ ట్రాలీలు కనిపించడం లేదు. క్షేత్రస్థాయిలో మేయర్, జీహెచ్ఎంసీ అధికారుల ఆకస్మిక పర్యటనలు చేయడం లేదు. చెత్త తరలింపు కాగితాలకే పరిమితమైంది. పర్యవేక్షించాల్సిన పార్ట్‌టైం మునిసిపల్ మంత్రి ఎమ్మెల్యేల కొనుగోలు, ఢిల్లీ పర్యటనల్లో బిజీగా ఉన్నారు' అని పరోక్షంగా సీఎం రేవంత్‌నుద్దేశించి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం తన ఎక్స్ ఖాతాలో పలు విమర్శలు చేశారు.

రూ. 345.84 కోట్లు

మూడు కమిషనరేట్లకు బడ్జెట్ కేటాయింపులు

(5వ పేజీ తరువాయి)

ఈ బడ్జెట్‌లో కేటాయించారు.

- సాంకేతిక అవసరాలు, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌కు రూ. 18.45 కోట్లు
- సీసీఎస్ నిర్వహణకు రూ. 95 లక్షలు
- నేర పరిశోధన, క్రైమ్ డేటా విశ్లేషణకు రూ. 18.45కోట్లు
- స్పోర్ట్స్ మీట్‌కు అయ్యే ఖర్చు రూ.20 లక్షలు (గతంలో ఇది రూ.2.24 లక్షలు)
- పోలీస్ అమర వీరుల వారోత్సవాలకు రూ. 10 లక్షలు కేటాయించారు. (గతేడాది ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు)
- నూతన పోలీస్ స్టేషన్‌ల నిర్వహణకు రూ. 5 కోట్లు (గత ఏడాది రూ. 12.54 కోట్లు కేటాయించారు)

రాచకొండలో..

- కమిషనరేట్ నిర్వహణకు రూ. 9.40 కోట్లు
- కార్యాలయ నిర్వహణకు రూ. 7.46 కోట్లు
- ట్రాఫిక్ విభాగానికి రూ. 60 లక్షలు
- పండగల బందోబస్తుకు రూ. 75 లక్షలు
- సీసీఎస్, ఎస్‌వోటీ విభాగాలకు రూ. 5.50 లక్షలు
- మహిళా భద్రతకు రూ. 11.20 లక్షలు
- సీసీటీవీల నిర్వహణకు రూ. 25 లక్షలు
- స్పోర్ట్స్ మీట్‌కు రూ. 3.20 లక్షలు
- రాచకొండ కమిషనరేట్ భవన నిర్మాణానికి రూ. లక్ష

కొత్తగా ఏర్పాటైన పోలీస్ స్టేషన్‌ల నిర్వహణ, నిర్మాణం, మౌలిక సదుపాయాలకు బడ్జెట్ కేటాయించలేదు.

సైబరాబాద్‌లో..

- కమిషనరేట్ నిర్వహణకు రూ. 12.36 కోట్లు
- ట్రాఫిక్ విభాగానికి రూ. 2.65 కోట్లు
- పండగల బందోబస్తుకు రూ. 2.10 కోట్లు
- సీసీఎస్, ఎస్‌వోటీ విభాగాలకు రూ. 1.41 కోట్లు
- మహిళల భద్రతకు రూ. 33 లక్షలు
- స్పోర్ట్స్ మీట్‌కు రూ. 35 లక్షలు

బోనాలకు తగిన ఏర్పాట్లు

బౌద్ధనగర్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): బౌద్ధనగర్ డివిజనో ఆది, సోమవారం జరిగే బోనాలకు భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ ఉప కమిషనర్ సుభాష్‌రావు, కార్పొరేటర్ శైలజలు తెలిపారు. గురువారం బౌద్ధనగర్ జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాల్‌లో వివిధ విభాగాల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, భక్తులకు ఉచితంగా మంచినీటి ప్యాకెట్లును అందజేయాలని, నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో వార్డు ఏఎంసీ ఓమర్, మెడికల్ ఆఫీసర్ రజనీకాంత్, జలమండలి మేనేజర్ ప్రియాంక, శానిటరీ సూపర్‌వైజర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

బోనాల పండుగను ఘనంగా జరుపుకోవాలి

అడ్డగుట్ట, జూలై 25 (ఆంధ్రజ్యోతి): బోనాల ఉత్సవాలు ప్రజలు ఘనంగా జరుపుకోవాలని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి సూచించారు. గురువారం తుకారాగేట్ వార్డు కార్యాలయంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రధానంగా ఆలయాలకు బోనాలు సమర్పించేందుకు వచ్చే మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఎవరికి ఇబ్బందులు రాకుండ చూడాలన్నారు.



ప్రభుత్వ పాఠశాలలో జరిగిన బోనాల వేడుకలో విద్యార్థినులు

ప్రభుత్వ బడిలో బోనాలు

అడ్డగుట్ట, జూలై 25 (ఆంధ్రజ్యోతి): అడ్డగుట్ట ప్రభుత్వ పాఠశాలలో బోనాల జాతర నిర్వహించారు. విద్యార్థులు పోతురాజుల వేషధారణలతో అందరిని ఆకర్షించాయి. విద్యార్థినులు బోనాలు ఎత్తుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో తొట్టెల ఊరేగింపు కనులపండువగా జరిగింది. విద్యార్థి విద్యార్థినులు చేసిన నృత్యాలు చూపరులను ఆకర్షించాయి. పాఠశాల టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌ఓసీ పత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

ఎల్‌ఓసీ పత్రాలు అందజేత

రెజిమెంటల్‌బజార్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతున్న ఐదుగురికి వైద్య ఖర్చులకు సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఎల్‌ఓసీ పత్రాలను అందజేశారు. గురువారం సికింద్రాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో అబ్దుల్ షోయబ్, వనమాల కృష్ణ, సంపత్‌కుమార్, చంద్రకాంత్, బేబి రేశ్వంత్‌లకు సుమారు ఏడు లక్షల ఎల్‌ఓసీ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, సమన్వయకర్త రాజ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

బోనాలకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

చారిత్రాత్మక కట్టమైసమ్మ ఆలయం బోనాల వేడుకలకు హాజరు కావాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌కు ఆలయ పాలక మండలి ఆహ్వానించింది. గురువారం సికింద్రాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఆలయ చైర్మన్ గుంటి కృష్ణ, కార్యనిర్వాహణాధికారి మహేందర్ గౌడ్‌లతో కూడిన బృందం ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రం అందజేశారు.

ఘట్‌కేసర్ నుంచి కొండాపూర్‌కు మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు ప్రారంభం

ఏఎస్‌రావునగర్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ నుంచి నగరంలోని కొండాపూర్ వరకు గురువారం నుంచి రెండు మెట్రో ఎక్స్‌ప్రెస్ (282కె) బస్సులను ప్రారంభించినట్లు కుషాయిగూడ డిపో మేనేజర్ మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఘట్‌కేసర్ నుంచి ప్రతిరోజు ఉదయం 6-10, 7-10, మధ్యాహ్నం 2-40, 3-40 గంటలకు, కొండాపూర్ నుంచి ఘట్‌కేసర్‌కు ఉదయం 8-40, 9-40, మధ్యాహ్నం 3-25, సాయంత్రం 6-25 గంటలకు బస్సులు ఉంటాయని పేర్కొన్నారు. ఈ బస్సులు ఘట్‌కేసర్ నుంచి యమ్నంపేట, రాంపల్లి, నాగారం, కుషాయిగూడ, ఎస్పీనగర్, లాలాపేట, తార్నాక, శంకర్‌మఠ్, నారాయణగూడ, మాసాబ్‌ట్యాంక్, ఎంపీ ఎక్స్ రోడ్, నానల్‌నగర్, దర్గా, గచ్చిబౌలి, బయోడైవర్సిటీ, ఐకియా, హైటెక్‌సిటీ, కొండాపూర్ వరకు నడపనున్నట్లు డిపో మేనేజర్ వెల్లడించారు. ప్రయాణికులు, ముఖ్యంగా ఐటీ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వాణిజ్యాభివృద్ధికి ఏరోసిటీ చక్కటి వేదిక

● శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రీగస్ ఆఫీస్ ప్రారంభం

శంషాబాద్ రూరల్, జూలై 25(ఆంధ్రజ్యోతి): శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో వాణిజ్య అభివృద్ధికి జీఎంఆర్ ఏరోసిటీ చక్కటి వేదిక అని జీఎంఆర్ ల్యాండ్ డెవలప్‌మెంట్ సీఈవో అమన్‌కపూర్ అన్నారు. ఎయిర్‌పోర్టులో రీగస్ అధికారులతో కలిసి గురువారం వర్క్‌స్పేస్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచంలో వాణిజ్య రంగం అభివృద్ధి చెందడానికి అనువైన ప్రదేశాలు ఉండడం చాలా కీలకమని, అందులో జీఎంఆర్ ఏరోసిటీ ఒక్కటని చెప్పారు. దేశంలోని వివిధ వాణిజ్య రంగాలను అనుసంధానించేందుకు ఈ స్పేస్ ఎంతో ఉపయోగకరంగా మారుతుందన్నారు. ఐడబ్ల్యుజీ మేనేజర్ శ్రీహర్ష్ లాంబా తదితరులు పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్టులో మరిన్ని సౌకర్యాలు

విమాన ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని జీఎంఆర్ అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రద్దీ సమయాల్లో చాలామంది ప్రయాణికులు యాప్ ఆధారిత క్యాబ్‌ల(ఓలా, ఉబెర్)ను సంప్రదిస్తారని, రాత్రివేళల్లో కొన్నిసార్లు క్యాబ్‌లు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రయాణికులు తమకు నచ్చిన క్యాబ్‌లను ఎంచుకోవచ్చని, ఇప్పటికే క్యాబ్ ఆపరేటర్ల యజమానులతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. క్యాబ్‌ల వల్ల ఏదైనా ఇబ్బందికలిగితే హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించాలని సూచించారు.

కొంచెం ఇష్టం కష్టం

బడ్జెట్‌పై భిన్న స్వరాలు



సికింద్రాబాద్ జోన్ బృందం, ఆంధ్రజ్యోతి: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తర్వాత తొలిసారిగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ జనరంజకమైన బడ్జెట్ అని కొందరు కొనియాడుతుండగా, అంకెల గారడి అని మరికొందరు పెదవి విరుస్తున్నారు. బడ్జెట్‌పై ఆయా వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

మెట్రో పొడిగింపు హర్షణీయం



రాష్ట్ర బడ్జెట్‌లో మెట్రో రైలు పొడిగింపునకు చేట్టిన చర్యలు హర్షణీయం, మియాపూర్ నుంచి పటాన్‌చెరువు, ఎయిర్‌పోర్ట్‌కి పెంపుతో సమయం, డబ్బు ఆదా అవుతుంది.

-నాగేశ్వరరావు, మెట్టుగూడ వాసి

బీసీలకు అన్యాయం



బడ్జెట్‌లో బీసీలకు వారి సంక్షేమానికి ఇంకా కొద్దిగా పెంచాలి. ప్రతి అసెంబ్లీ నియోజకవరానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను కట్టి పేద ప్రజలకు కేటాయిస్తామని ప్రకటించడం సంతోషం

- శ్రీపతి సతీష్ కుమార్, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, టీటీడీపీ

నిరుద్యోగులకు ప్రాధాన్యత లేదు



ప్రభుత్వం అనేక సందర్భాలలో నిరుద్యోగ యువతకు ప్రాధాన్యతనిస్తామని చెప్పినప్పటికి బడ్జెట్‌లో ఎలాంటి ప్రత్యేక కేటాయింపులు జరగలేదు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి, శిక్షణ దిశగా ప్రత్యేకంగా కేటాయింపులు జరగక పోవటం విచారకరం. న్యాయ వ్యవస్థకు కేటాయింపులేవీ జరగలేదు.

-డాక్టర్ సుభాషిణి, హైకోర్టు న్యాయవాది

బీసీల అభ్యున్నతికి దోహపడే బడ్జెట్



బడ్జెట్‌లో బీసీల సంక్షమానికి 9200 కోట్ల కేటాయించడం హర్షనీయం. గతంలో పోలిస్తే ఇది అధికం. ఎస్సీలకు, రూ.33, 124 కోట్లు, ఎస్టీలకు రూ. 17056 కోట్లు, మైనార్టీలకు రూ.3003 కోట్లను కేటాయించడం హర్షనీయం. బీసీల కోసం ప్రభుత్వం ఖర్చు చేయడం అభినందనీయం.

-గుజ్జకృష్ణ, జాతీయ కన్వీనర్, బీసీ సంక్షేమ సంఘం

బడ్జెట్‌లో బీసీలపై చిన్న చూపు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో బీసీపై చిన్న చూపు కనిపిస్తుంది. బడ్జెట్ ఆశాజనకంగా లేదు. బీసీ గురించి ప్రతిపాదనలు చేయలేదు. బీసీల గురించి, వృత్తిదారుల గురించి ప్రస్తావించలేదు. అంతరించి పోతున్న వృత్తుల గురించి ఏం చేస్తారో చెప్పాలి.

-దుబ్బాక కిషన్‌రావు, ప్రధాన కార్యదర్శి, తెలంగాణ విశ్వ బ్రాహ్మణ సంఘం

తెలంగాణకు కేంద్రం గాడిద గుడ్డు ఇచ్చింది

● తెలంగాణ ఉద్యమకారుల సమితి

రెజిమెంటల్‌బజార్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చిందని తెలంగాణ ఉద్యమకారుల సమితి చైర్మన్ సుల్తాన్ యాదగిరి అన్నారు. గురువారం సికింద్రాబాద్ క్లాక్‌టవర్ అమరవీరుల స్థూపం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణపై కేంద్ర నిర్లక్ష్యం వైఖరి విడనాడాలని తెలంగాణ భారతదేశంలో లేదా అని ప్రశ్నించారు. నిధులు తీసుకరాకపోతే బీజేపీ ఎంపీలు, మంత్రులు రాజీనామా చేయాలని ప్ల కార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉద్యమనాయకులు ప్రఫుల్ రామిరెడ్డి, కె.సి.ఎస్. ప్రసాద్, చంద్రుడు, కొండస్వామి, యాదగిరి, దయానంద్, జగన్, స్వరూపరాణి, జి.సునీత, అరుణ, బాబు పాల్గొన్నారు.



అమరవీరుల స్థూపం వద్ద నిరసన చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుల సమితి సభ్యులు

తెలంగాణకు అధిక నిధులు

● మేకల సారంగపాణి

బౌద్ధనగర్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయించిదని బీజేపీ మహాకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి తెలిపారు. గురువారం సీతాఫల్‌మండిలో ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి దక్కిన వాటా 8 లక్షల 62 వేల 488 కోట్ల రూపాయలని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. అన్ని రంగాల అభివృద్ధి కోసం కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించిన తర్వాత కూడ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిందని ప్రజలను తప్పుదారి పట్టించటం దురదృష్టకరమన్నారు.



టీకా పంపిణీలో కార్పొరేటర్ సునీత తదితరులు

విద్యార్థులకు టీకా పంపిణీ

చిలకలగూడ, జూలై 25 (ఆంధ్రజ్యోతి): వీరమాచినేని పాఠశాలలో జపాన్ ఏన్‌సిఫిలైటిస్ టీకా పంపిణీ కార్యక్రమాన్ని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత గురువారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతు విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. 15 ఏళ్లలోపు 239 మంది విద్యార్థులకు టీకాలు వేశారు.

నెహ్రూ పాఠశాలలో..

బౌద్ధనగర్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): నామాలగుండు నెహ్రూ పాఠశాలలో విద్యార్థులకు జేఈ వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ పాల్గొని మాట్లాడారు. తొమ్మిది నుంచి పదిహేను సంవత్సరాల పిల్లలు జపనీస్ ఎన్సెఫాలిటిస్ వైరస్ బారిన పడకుండా జేఈ వ్యాక్సిన్ రక్షిస్తుందని తెలిపారు.

అడ్డగుట్టలో..

అడ్డగుట్ట, జూలై 25 (ఆంధ్రజ్యోతి): జేఈ వ్యాక్సిన్ టీకాను విద్యార్థులు తప్పకుండా వేసుకోవాలని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి సూచించారు. ప్రభుత్వ ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి ఆధ్వర్యంలో గురువారం అడ్డగుట్ట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు జేఈ వ్యాక్సిన్ టీకా వేశారు.

జీహెచ్ఎంసీలో వేధింపుల ఆఫీసర్ తొలగింపు

హైదరాబాద్ సిటీ, జూలై 25 (ఆంధ్రజ్యోతి): ప్రేమపేరుతో లైంగిక వేధింపులకు పాల్పడిన జీహెచ్ఎంసీ స్వచ్ఛ భారత్ మిషన్ విభాగంలోని ప్రోగ్రామ్ ఆఫీసర్‌ను విధులను నుంచి తొలగించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జీహెచ్ఎంసీ స్వచ్ఛ భారత్ మిషన్ విభాగంలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న సోమ భరత్ జీహెచ్ఎంసీలో ఓ మహిళా ఉద్యోగిని ప్రేమ పేరుతో వేధించాడు. విసుగుచెందిన బాధితురాలు రెండు వారాల క్రితం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణజరిపి భరత్‌ను అరెస్టు చేశారు. రిమాండ్‌కు తరలించారు. ఈ విషయం కమిషనర్ ఆమ్రపాలి దృష్టికి రావడంతో మూడు రోజుల క్రితం భరత్‌ను విధుల నుంచి తొలగిస్తూ ఆదేశాలిచ్చినట్లు తెలిసింది. సోమ భరత్ తీరువల్ల ఆ విభాగంలో పనిచేసే దాదాపు 30మంది మహిళలు తమ ఉద్యోగాలు కోల్పోయినట్లు పలువురు చర్చించుకుంటున్నారు.

పెట్టుబడికి అధిక లాభాలిస్తామని వంచన

● రూ.6 కోట్లు వసూలు చేసిన ఇద్దరు అరెస్ట్

హైదరాబాద్ సిటీ, జూలై 25 (ఆంధ్రజ్యోతి): పెట్టిన పెట్టుబడికి అధిక లాభాలు ఆశచూపి రూ.6 కోట్ల వసూలు చేసిన ఇద్దరు సైబర్ నేరగాళ్లను రాచకొండ సైబర్ క్రైం పోలీసులు అరెస్ట్ చేశారు. నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేటకు చెందిన మాదవరం వంశీ కృష్ణారావు (35), కరీంనగర్ జిల్లా రామగుండం చెందిన తాటిపల్లి రాకేష్ (28) తక్కువ సమయంలో ఎక్కువ సంపాదించాలని భావించారు. తాము సూచించినట్లు పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని విస్తృతంగా ప్రచారం చేసుకున్నారు. ఆసక్తి ఉన్నవారిని 'ఆర్ 7322 టీమ్ హార్వే' పేరుతో టెలిగ్రాం గ్రూపులో యాడ్ చేస్తున్నారు. ఆశావహులకు తొలుత కొంత లాభం వచ్చినట్లు చూపేవారు. డబ్బు తమ ఖాతాల్లో వేయించుకొని యాప్‌లో పెట్టుబడి పెట్టినట్లు చూపేవారు. ఇలా పలువురిని మోసం చేసి సుమారు రూ.6.05 కోట్ల వరకు వసూలు చేశారు. లాభాలు వచ్చినట్లు యాప్‌లో చూపినా, డబ్బు విత్‌డ్రా చేసుకునే అవకాశం లేకపోవడం..మోసగాళ్లు స్పందించకపోవడంతో దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సాంకేతిక ఆధారాలతో వంశీకృష్ణారావు, రాకేష్‌లను అరెస్ట్ చేసి వారి ఖాతాల్లో రూ.22.64 లక్షలను ఫ్రీజ్ చేయించారు.

దేవగిరి ఎక్స్‌ప్రెస్ రైలులో గంజాయి పట్టివేత

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో దేవగిరి ఎక్స్‌ప్రెస్ రైలులో 16 కిలోల గంజాయిని రైల్వే పోలీసులు పట్టుకున్నారు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మహారాష్ట్ర జల్నాకు చెందిన కృష్ణ బబన్ అంబోర్ (21) భవన నిర్మాణ రంగంలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఆంధ్రప్రదేశ్ ఇచ్ఛాపురం నుంచి మహారాష్ట్రకు దేవగిరి ఎక్స్‌ప్రెస్ రైలులో రూ 4.10 లక్షల విలువ చేసే 16 కిలోల గంజాయితో వెళ్తున్నాడు. గురువారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ 2వ నంబర్ ప్లాట్ ఫాంపై ఆగి ఉన్న దేవగిరి ఎక్స్‌ప్రెస్ రైలులో జీఆర్‌పీ పోలీసులు తనిఖీ చేయగా అంబోర్ వద్ద ఉన్న 16 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు నుంచి కిందపడి ప్రయాణికుడి మృతి

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): రైలు దిగబోతూ ప్రమాదవశాత్తు కిందపడి ఓ ప్రయాణికుడికి బలమైన గాయాలయి అక్కడికక్కడే మృతి చెంచిన సంఘటన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో చోటు చేసుకుంది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం... కొత్తగూడెం పాత పాల్వంచ గ్రామానికి చెందిన షేక్ మహ్మద్ ఆసీఫ్ హైదరాబాద్‌లోని చైతన్యపురిలో ఉంటూ ఓమిని ఆస్పత్రిలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. కొద్ది రోజుల నుంచి ఇతనికి జ్వరం రావడంతో నగరంలో ఉంటున్న తన సోదరుడు సొంత ఊరికి పంపించేందుకు గురువారం కాకతీయ రైలుకు రిజర్వేషన్ చేయించాడు. బుధవారం సాయంత్రం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వచ్చిన ఇద్దరు కాకతీయ రైలు కోసం ఎదరుచూస్తున్నారు. రెండో నంబరుపై ఆగి ఉన్న చెన్నై ఎక్స్‌ప్రెస్ రైలును చూసి కాకతీయ ఎక్స్‌ప్రెస్ రైలు అనుకుని రైలు ఎక్కాడు. తీరా ఇదీ కాకతీయ ఎక్స్‌ప్రెస్ రైలు కాదని ప్రయాణికులు చెప్పారు. ఈలోగా రైలు కదిలింది. కదులుతున్న రైలు నుంచి దిగబోతూ కిందపడి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మరణించాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

అడ్డగుట్ట, జూలై 25 (ఆంధ్రజ్యోతి): రైల్వే స్టేషన్ పార్కింగ్ స్థలం వద్ద ఓ వ్యక్తి అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన సంఘటన గోపాలపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాం నంబర్ 10 సమీపంలో రైల్వే పనులు జరుగుతున్నాయి. గురువారం బిహార్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు డబ్బులు విషయంలో గొడవ పడ్డారు. ఘర్షణలో స్వామిని బండరాయితో మోదినట్లు తెలిసింది. అపస్మారకస్థితిలో ఉన్న స్వామిని గాంధీ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. సమాచారం అందుకున్న గోపాలపురం పోలీసులు మృతదేహన్ని మార్చురీలో భద్రపరిచారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.